# ఎప్‌సెట్ స్పాట్ ప్రవేశాలకు స్పందన

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో మిగిలిపోయిన ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి మంగళవారం వర్సిటీ ప్రవేశాల విభాగంలో ఎప్‌సెట్ స్పాట్ ప్రవేశాలు నిర్వహించారు. కూకట్‌పల్లి క్యాంపస్‌తో సహా మిగతా కళాశాలలు సుల్తాన్‌పూర్, మంథని, జగిత్యాల, మహబూబాబాద్, పాలేరు, వనపర్తి, రాజన్న సిరిసిల్ల అనుబంధ కళాశాలల్లో మొత్తం 978సీట్లు మిగిలిన విషయం తెలిసిందే. ఇందులో మొదటిరోజు జేఎన్‌టీయూ క్యాంపస్ కళాశాలలో 23, సుల్తాన్‌పూర్ కళాశాలలో 15సీట్లు భర్తీ అయ్యాయి. గురువారం మంథని, జగిత్యాల కళాశాలల్లో సీట్ల భర్తీ జరుగుతుందని, మహబూబాబాద్, పాలేరు, వనపర్తి, రాజన్న సిరిసిల్ల కళాశాలల్లో ఈ నెల 29న స్పాట్ ప్రవేశాలు ఉంటాయని వర్సిటీ ప్రవేశాల విభాగం డైరెక్టర్ బాలునాయక్ చెప్పారు.

# ఆ కాలేజీల్లో సీట్లు హాట్‌కేక్‌లు

**హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్, సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీల్లో సీట్ల భర్తీ కోసం నిర్వహించిన స్పాట్ అడ్మిషన్లకు అభ్యర్థులు పోటెత్తారు. హైదరాబాద్ కాలేజీలో 23, సుల్తాన్‌పూర్ కాలేజీలోని 15 సీట్ల కోసం సుమారు 200మంది అభ్యర్థులు స్పాట్‌కు రాగా, అన్ని సీట్లు భర్తీ అయ్యాయి. కాగా, మంథని జేఎన్‌టీయూ కాలేజీలో మరో 29సీట్లు మిగిలిపోయాయి. మరోవైపు పాలేరు, మహబూబాబాద్, వనపర్తి, సిరిసిల్ల కాలేజీల్లో మిగిలిపోయిన మొత్తం 916సీట్ల భర్తీకి శుక్ర, శనివారాల్లో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని అడ్మిషన్ల విభాగం డైరెక్టర్ బాలునాయక్ తెలిపారు.

# ఐసెట్ కౌన్సెలింగ్‌కు 393 మంది హాజరు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో కొనసాగుతున్న ఐసెట్ కౌన్సె లింగ్‌కు మంగళవారం 393 మంది విద్యా ర్థులు హాజరయ్యారు. మొత్తం 500మంది గాను 107మంది గైర్హాజరయ్యారు. కౌన్సె లింగ్‌కు బుధవారం సెలవు కాగా.. ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగనుంది.